www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -158 మంగళవారం 22 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

**పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర**

**ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం**

**మేం తప్పులు చేస్తే చర్యలు తీసుకోవచ్చు**

**సిరిసిల్లలో 8 వేల ఎకరాలు( కబ్జా చేసిందెవరు? : బీఆర్ఎస్ నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన**

**జూరాలలో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు?**

**ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం : బీఆర్ఎస్**

**నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన**




**హైదరాబాద్ సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో –మిగతా 2లో...

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు

**అసెంబ్లీ స్పీకర్ ను దూషించిన కేసు**

**అరెస్టు చేయవద్దంటూ నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన పోలీసులు**

**కౌంటర్ దాఖలు చేయాలంటూ మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు**



**హైదరాబాద్ సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను దూషించారన్న ఆరోపణలతో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ కుమార్‌రెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఈనెల ఎనిమిదిన కింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మధుసూదన్ రావు సోమవారం విచారించారు. పీపీ వాదిస్తూ స్పీకర్ కులం తెలిసేలా కావాలనే అనుచిత వ్యాఖ్యలు–మిగతా 2లో...

# తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

**లింగాల కేదారి, పుష్పలత సేవలు మరువలేనివి**

**వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**




**హైదరాబాద్ సెప్టెంబరు 21 (ప్రజావినికిడి):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర సంఘటనలో మరణించిన సంగతి తెలిసిందే. –మిగతా 2లో...

## దానం నాగేందర్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

**పార్టీ ఫిరాయింపుల కేసులో దానంను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు**

**హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన దానం**

**దానం పిటిషన్ ను బుధవారం విచారించనున్న సుప్రీంకోర్టు**



**హైదరాబాద్ సెప్టెంబరు 21 (ప్రజావినికిడి):** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మిగతా 2లో...

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే..

**రంగంలోకి రెవెన్యూ అధికారులు**

**సర్వే నంబర్ 325పై అధికారుల ప్రత్యేక దృష్టి**

**మొత్తం 388 ఎకరాల భూముల పరిశీలన**

**శాటిలైట్ మ్యాపింగ్‌తో భూముల హద్దుల పరిశీలన**



**సిద్దిపేట సెప్టెంబరు 21జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగామిగతా 2లో...

# యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ..

**మోదీ, జిన్‌పింగ్, పుతిన్ గైర్హాజరు**



**ఢిల్లీ సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో తీవ్రమైన యుద్ధాలు, ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ వార్షిక ఉన్నతస్థాయి సమావేశాలు ఈ వారం ప్రారంభం కానున్నాయి. ఈ కీలక భేటీకి 140 మంది ప్రపంచ నేతలు, మరో 53 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం, మిగతా 2లో...

## ఏపీలో జూడాలకు స్టైఫండ్ పెంపు

**ఎంబీబీఎస్, బీడీఎస్ ఇంటర్న్‌లకు 10 శాతం పెరుగుదల**

**పీజీ విద్యార్థులకు 5%, సూపర్ స్పెషాలిటీ వారికి 3.5% పెంపు**

**ప్రభుత్వంపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు ఆర్థిక భారం**

**2026 జనవరి 1 నుంచే పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడి**



**అమరావతి సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి స్టైఫండ్‌ను పెంచుతూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులుమిగతా 2లో...

## జూరాల వద్ద హైటెన్షన్

**సాగునీటి కోసం రైతుల ఆందోళన**

**ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం యత్నం, అరెస్ట్**

**ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్**

**గులాబీ నేతలు వర్సెస్ పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట**



2లో.

# చెరువులకు సొబగులు

**పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన**

**ఫక్రుద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం**

**పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ**

**గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక**

**రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి**

**పిఠాపురం సెప్టెంబరు 21 (ప్రజావినికిడి):** ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు మిగతా 2లో...



## రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్...

**శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి**

**గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ**

**ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం**

**నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన**



## తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నుంచి సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో ఆయన అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, ఆ తర్వాత కాలంలో అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆయన తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మి రెడ్డికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

చేసిన ఎమ్మెల్సీలను రిమాండ్‌కు పంపేందుకు మెజిస్ట్రేట్ నిరాకరించడం చట్ట వ్యతిరేకమన్నారు. పలువురు సాక్షుల వాంగ్మూలాలతోపాటు వీడియో ఫుటేజీలను సేకరించి కోర్టుకు సమర్పించినప్పటికీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ప్రత్యేక కోర్టు పరిధిలో ఉన్నందున మెజిస్ట్రేట్ రిమాండ్‌ను తిరస్కరించలేరని చెప్పారు. ఆ ఉత్తర్వులను రద్దు చేసి ఎమ్మెల్సీల రిమాండ్‌కు ఆదేశించాలన్నారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది

# రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

మొదటిపేజీ తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు మొదటి శత్రువులా తయారయ్యారని అన్నారు. ఎల్‌నినో తరహాలో ఎల్ కాంగో వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం వెళ్లిన బీఆర్ఎస్ నేతలను దుర్మార్గంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో భయటపెట్టలేరని అన్నారు. జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామనీ, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాలు కాకుండా రైతుల ప్రయోజనాలు ముఖ్యం కావాలని సూచించారు. రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని కోరారు. కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పది టీఎంసీల నీరు తీసుకొచ్చి పంటలను కాపాడాలని చెప్పారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు అయినా తీసుకోవచ్చని అన్నారు. డ్రామాలు తగవనీ, భూముల వద్దకు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్ చేస్తే ఇప్పటి వరకు కనీసం స్పందన లేదని అన్నారు. సిరిసిల్ల వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చెప్తారని ప్రశ్నించారు. నేతన్నల ఆత్మహత్యలు, రైతుబంధు ఎగ్గొట్టింది వివరిస్తారా?అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో చేసిన అభివృద్ధిని చూసి కొడంగల్‌లో అమలు చేసేందుకు వస్తున్నారేమోనని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు సిరిసిల్లలో ఎనిమిది వేల ఎకరాల భూమిని ఎవరు కబ్జా చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తప్పుడు ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజన్న దర్శనం చేసుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు.తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జాఫర్ ఘడ్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నేతలు యాస జితేందర్ రెడ్డి, తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, యాస సందీప్ రెడ్డి, చిడిమిల్ల మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో జూడాలకు స్టైఫండ్ పెంపు

మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. పెంచిన స్టైఫండ్ 2026 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు భారం పడనుంది.

వివరాల్లోకి వెళితే, తమ పనిభారానికి తగినట్లుగా స్టైఫండ్ పెంచాలని జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (జూడా) కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని స్టైఫండ్ పెంపునకు ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎంబీబీఎస్, బీడీఎస్ హౌస్ సర్జన్లకు 10 శాతం స్టైఫండ్ పెంచారు. దీంతో వారి నెలవారీ స్టైఫండ్ రూ.28,497కి చేరింది. అదేవిధంగా, పీజీ డిగ్రీ, డిప్లొమా కోర్సులు చేస్తున్న వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీ కోర్సులు అభ్యసిస్తున్న వారికి 3.5 శాతం చొప్పున స్టైఫండ్‌ను పెంచారు. ఈ పెంపు నిర్ణయం ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ మెడిసిన్, సూపర్ స్పెషాలిటీ, ఎండీఎస్, డీఎన్‌బీ విద్యార్థులందరికీ వర్తిస్తుంది. జూనియర్ డాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దానం నాగేందర్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించడానికి సుప్రీంకోర్టు సమ్మతించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించగా, ఈ పిటిషన్‌ను బుధవారం (సెప్టెంబర్ 23) విచారించనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. హైకోర్టు తీర్పు వల్ల ఖైరతాబాద్ స్థానం ఖాళీగా మారి ఉపఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, హైకోర్టు ఉత్తర్వులపై వెంటనే స్టే విధించాలని దానం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనున్నారు.

గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు.

ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన పాత ఆదేశాలను పక్కనపెట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించడంతో ఈ వివాదం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం మెట్లు ఎక్కింది.

# యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ..

మొదటిపేజీ తరువాయి

గాజాలో సంక్షోభం, సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధం వంటి అంశాలు ఈ సమావేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఈ సమావేశాలు ప్రారంభం కానుండగా, సంప్రదాయం ప్రకారం బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా తొలి ప్రసంగం చేయనున్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రసంగిస్తారు. అయితే, ఈసారి సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ముగ్గురు కీలక నేతలు గైర్హాజరవుతున్నారు. భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ శనివారం సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.'విశ్వాసాన్ని పునరుద్ధరించడం, పరివర్తనను నిర్వహించడం: అందరి కోసం పనిచేసే ఐరాస' అనే థీమ్‌తో ఈ ఏడాది సమావేశాలు జరగనున్నాయి. వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, ప్రపంచ ఆకలి, పేదరికం వంటి శాశ్వత సమస్యలతో పాటు ఈసారి కృత్రిమ మేధ (ఏఐ)తో ముంచుకొస్తున్న ప్రమాదాలపై కూడా ప్రధానంగా చర్చించనున్నారు. ఐరాస సర్వప్రతినిధి సభ అధ్యక్షుడిగా ఎన్నికైన బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రెహమాన్ ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.ప్రధాన సభలో నేతల ప్రసంగాలు లాంఛనప్రాయంగా సాగినా, అసలైన చర్చలు, దౌత్యపరమైన మంతనాలు మాత్రం తెరవెనుకే జరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. గత ఏడాది ఇలాంటి సమావేశాల సందర్భంగానే అమెరికా, కొన్ని ముస్లిం దేశాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా గాజా శాంతి ప్రణాళిక రూపుదిద్దుకుందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయంలో ఐరాసను విమర్శించే ట్రంప్ కూడా ఏకీభవించడం గమనార్హం.ఈ సమావేశాల్లో కొన్ని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రసంగం చేసిన మరుసటి రోజే, ఆ దేశ ప్రత్యర్థి అయిన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రసంగించనుండటం ఉత్కంఠ రేపుతోంది. మరోవైపు గాజాలో తమ చర్యలను సమర్థించుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గురువారం ప్రసంగించనుండగా, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌కు అమెరికా వీసా నిరాకరించడం వివాదాస్పదంగా మారింది.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే..

మొదటిపేజీ తరువాయి

పరిశీలిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమైంది.సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూములు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారు.అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారు.సర్వే నంబర్ 325 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతులకు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాలని సూచించారు.ఫామ్‌హౌస్ పరిసర భూముల కేటాయింపులు, ధరణి రికార్డుల్లో అక్రమాలపై ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందజేయనున్నారు. ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే.. నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# జూరాల వద్ద హైటెన్షన్

## సాగునీటి కోసం రైతుల ఆందోళన

**ఆత్మకూరు సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. జూరాల డ్యాం ముట్టడికి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడంతో ప్రాజెక్టు వద్ద హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనకు మద్దతుగా జూరాల డ్యాంపై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు చుట్టూ 12 కిలోమీటర్ల పరిధిలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బాసు హనుమంతునాయుడు తదితరులను పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. పాలమూరు జిల్లాలో సాగునీటి కోసం రెండు రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. జూరాల ఆయకట్టులో పొలాలు ఎండిపోవడంతో శనివారం రైతులే స్వయంగా ఎడమ కాలువ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో అధికారులు అర్ధరాత్రి తిరిగి గేట్లు మూసివేశారు. ఈ నేపథ్యంలో జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జూరాల ప్రాజెక్టు ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జూరాలకు బయలుదేరారు. నందిమల్ల వద్ద పోలీసులు ఆయనను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని నిరసన తెలిపేందుకు రైతులతో కలిసి వెళ్లడం నేరమా అంటూ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల్ని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది.

# రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్...

**శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# చెరువులకు సొబగులు

మొదటిపేజీ తరువాయి

సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు.గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా





జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

**రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పట్టణ వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు షెడ్యూల్

**41 చోట్ల రేపటి నుంచి 25 వరకు ఇంటింటి సర్వే**

**అమరావతి, సెప్టెంబరు 21(ప్రజావినికిడి):** రాష్ట్రంలోని 41 పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల రిజర్వేషన్ల ఖరారు కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల గుర్తింపునకు ఈనెల 23 నుంచి 25 వరకు మూడు రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఎన్నికల రోల్‌ను వార్డు, పోలింగ్ స్టేషన్ వారీగా విభజించి ఓటర్లను గుర్తిస్తారు. ఎస్టీ ఓటర్లను ఆకుపచ్చ, ఎస్సీ ఓటర్లను ఎరుపు బాల్‌పాయింట్ పెన్‌తో గుర్తించడంతో పాటు మహిళా ఓటర్లను, బీసీ ఓటర్లను నల్ల బాల్ పాయింట్ పెన్‌తో గుర్తించనున్నారు. గుర్తించిన ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్లతో పాటు బీసీ ఓటర్ల ముసాయిదా ఓటర్ల జాబితాలను 26న మున్సిపల్ కార్యాలయం, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. 27, 28 తేదీల్లో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు. క్లెయిమ్ ఫారం-2లో, అభ్యంతరాలు ఫారం-3లో దాఖలు చేయాలి. క్లెయిమ్‌ల జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శిస్తారు.అభ్యంతరాలపై సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీచేస్తారు. 29, 30 తేదీల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై విచారణ నిర్వహించి ముసాయిదా జాబితాలను సవరిస్తారు. అనంతరం అక్టోబరు 1న ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల తుది వార్డు వారీ జాబితాలను ఫారం-6లో ప్రచురించి, మున్సిపల్ పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్‌కు సమర్పిస్తారు. బీసీ ఓటర్ల జాబితాకూ అదే షెడ్యూల్ వర్తిస్తుంది. మొత్తం ప్రక్రియను 9 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియ 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 29 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో అమలు కానుంది. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు, అనంతపురం ప్రాంతాల పరిధిలోని పట్టణ స్థానికసంస్థలు ఇందులో ఉన్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 22 సెప్టెంబర్ 2026

# పదేళ్ల సేవకు మరో ప్రతిష్ఠాత్మక గుర్తింపు

### రాపోలు లింగస్వామికి బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు-2026

### రక్తదానం, ఆర్‌టీఐ అవగాహన, సామాజిక సేవలకు గుర్తింపు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 21, (ప్రజావినికిడి):** రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛంద రక్తదానం, సామాజిక సేవా కార్యక్రమాల్లో సేవలందిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్‌టీఐ కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్,జ్యోతి ప్రభంజనం పత్రిక సంపాదకులు రాపోలు లింగస్వామికి బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు-2026 లభించింది.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరులో భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్,గౌతమ్ చేతుల మీదుగా రాపోలు లింగస్వామిని ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రక్తదానం, సామాజిక సేవల్లో స్వచ్ఛందంగా సేవలందిస్తున్న సుమారు 200 మందిని ఈ సందర్భంగా అవార్డులతో సత్కరించారు.గత పదేళ్లుగా రాపోలు లింగస్వామి స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో పాటు ఆర్‌టీఐ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడం,ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అవార్డు అందుకున్న సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే తన పేరు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకోవడంతో పాటు అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు, సన్మానాలు పొందినట్లు తెలిపారు. తాజాగా అందుకున్న ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

తాను సామాన్యుడినైనా సమాజం కోసం తన వంతు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని, భవిష్యత్తులోనూ రక్తదానం, ఆర్‌టీఐ అవగాహన,ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని రాపోలు లింగస్వామి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, సర్పంచ్ బీసు రామచంద్రయ్య గౌడ్,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మబ్బు మహేష్, ప్రొఫెసర్ యతుకుల్, మానసిక వికలాంగుల సంఘం అధ్యక్షురాలు రేణుక,ఆర్‌కే, డాక్టర్ షరీఫ్ అహ్మద్,పైళ్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానలో బోరు సమస్య పరిష్కారానికి చర్యలు.. : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కామేశ్వర్ రావు కాలనీ నందు ఉన్న బస్తీ దవాఖానలో గత ఆరు నెలలుగా బోరు ఎండిపోవడంతో నీటి సమస్య నెలకొంది.ఈ విషయాన్ని బస్తీ దవాఖాన సిబ్బంది ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, బస్తీ దవాఖానకు ప్రతిరోజూ ఎంతోమంది రోగులు వైద్య సేవల కోసం వస్తుంటారని ఇలాంటి ఆసుపత్రిలో నీటి కొరత ఉండటం వల్ల రోగులు,సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బోరు ఎండిపోవడం వల్ల ఏర్పడిన నీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త బోరు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా బస్తీ దవాఖానల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భారస అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,నాయకులు తిలక్ రావు,జగన్నాద్ రెడ్డి,గంగపుత్ర భాస్కర్,శ్రీధర్ హాస్పిటల్ సిబ్బంది ప్రశాంతి,సరిత తదితరులు పాల్గొన్నారు

# రికార్డు స్థాయిలో సీఎస్ కే విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ విల్లాస్ గణపతి లడ్డు వేలం

### 1,50,000/- రూపాయలకు గణపతి లడ్డూని కైవసం చేసుకున్న బిఎల్ వి ప్రసన్నకుమార్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** భాద్రపద శుద్ధ చవితి నాడు వినాయక విగ్రహ ప్రతిష్టలు జరిగి మూడు,ఐదు, ఏడు,9ది రోజుల పాటు వేద పురోహితుల వేద మంత్రోచ్చరణాలతో నిర్విఘ్నంగా పూజలు అందుకోవడం ఒక ఎత్తు అయితే,విఘ్న వినాయక మూర్తి చేతిలో అలంకారమై నిరంతరము పూజలు అందుకున్న వినాయక వర ప్రసాదం లడ్డూ వేలంపాట కూడా రసవత్తరంగా,పోటా పోటీగా జరుగుతుంటుంది.షాద్ నగర్ పట్టణంలోని సీఎస్ కే విల్లాస్ వెల్ఫేర్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక ఉత్సవాలలో భాగంగా పోటాపోటీగా జరిగిన రసవత్తరమైన లడ్డు వేలం పాటలో,నిరంతరం సీఎస్కే విల్లాస్ అభివృద్ధికై ఆలోచిస్తూ, సీఎస్కే విల్లాస్ అభివృద్ధే తన అభివృద్ధి గా భావిస్తూ,అందరికీ అందుబాటులో ఉంటూ,ప్రతి మంచి కార్యక్రమంలో పాలుపంచుకుంటూ,సీఎస్కే విల్లాస్ లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో తన వంతు పాత్ర పోషిస్తూ,అందరివాడుగా గుర్తింపు పొందిన సీఎస్కే విల్లాస్ వెల్ఫేర్ కమిటీ ప్రధాన కార్యదర్శి బిఎల్ వి ప్రసన్నకుమార్, హరిత దంపతులు అత్యధికంగా 1,50,000 రూపాయల వేలం పాట పాడి వినాయక వర ప్రసాదం లడ్డూను కైవసం చేసుకున్నారు.



రసవత్తరంగా సాగిన లడ్డు వేలం పాటలో ప్రధాన కార్యదర్శి బి ఎల్ బి ప్రసన్నకుమార్ అత్యధికంగా వేలం పాట పాడి లడ్డును కైవసం చేసుకోవడంతో కాలనీవాసులు బిఎల్ వి ప్రసన్నకుమార్ కు భగవంతునిపై నమ్మకం,భక్తి, సాంప్రదాయ భావన, అచంచలమైన భక్తి ప్రపత్తులకు సంతసించి సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా మరియొక చిన్న లడ్డును గౌరవాధ్యక్షుడు అరటి యాదయ్య, విజయ దంపతులు 80,000 రూపాయలకు రూపాయలకు కైవసంచేసుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ లడ్డూ వేలం కార్యక్రమం కాలనీవాసుల్లో ఆనందోత్సాహాలను నింపగా, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కాలనీవాసులతోపాటు విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు ఆకాంక్షించారు

# రూ.1,15,001/పలికిన ఆర్ వి రెసిడెన్సీ గణనాథుడి లడ్డు..

### దక్కించుకున్న కే.రమ్య శ్రీనివాస్ రెడ్డి కుటుంబం..





**హైదరాబాద్,(ప్రజావినికిడి):** అమీన్ పూర్ లోని జాకీ క్లాసిక్ ఆర్ వి రెసిడెన్సిలోని గణనాథుడి లడ్డు రూ.1,15,001/- ధర పలికింది. అదే కమ్యూనిటీకి చెందిన కె రమ్య శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు వేలంపాటలో పోటీపడి లడ్డుని కైవసం చేసుకున్నారు. తమ కమ్యూనిటీలో మొదటిసారి జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో లడ్డును కైవసం చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు. ఆ వినాయకుడి ఆశీస్సులతో జాకీ క్లాసిక్ ఆర్ వి రెసిడెన్సి వాసులందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో నిలసిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# వైద్య చికిత్స కోసం వడ్ల సుదర్శనచారికి రూ.3 లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ,ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేని షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండల ఇన్ముల్ నార్వ గ్రామానికి చెందిన వడ్ల సుదర్శన చారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రూ.3 లక్షల విలువైన ఎల్‌ఓసి పత్రాన్ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజయ్ నాయక్,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజ్,నాయకులు ఇంద్రసేనరెడ్డి,కే.కుమార్,కే.నరసింహ,శివ చారి తదితరులు పాల్గొన్నారు

# 50 ఏళ్లుగా ఒకే గణపతి..ఒకే మండపం

### ఐక్యతకు.. సోదరభావానికి లింగారెడ్డిగూడెం ఆదర్శం

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** గ్రామాల్లో పదుల సంఖ్యలో, పట్టణాల్లో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం సాధారణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో.. దాదాపు 50 సంవత్సరాలుగా ఒకే గణపతిని ప్రతిష్ఠించి,ఒకే మండపంలో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్న లింగారెడ్డిగూడెం గ్రామం ప్రత్యేకతను చాటుకుంటోంది.

ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో దాదాపు ఐదు దశాబ్దాలుగా ఒకే వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నారు.గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారు,వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నప్పటికీ.. వినాయక చవితి సందర్భంగా అందరూ ఒకే వేదికపైకి వచ్చి గణనాథునికి పూజలు నిర్వహించడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

గ్రామ పెద్దల సమాచారం ప్రకారం..శ్రీ రామలింగేశ్వర భజన మండలి వ్యవస్థాపకులు , చల్ల సుదర్శన్ రెడ్డి,చల్ల పెద్ద వెంకటేశ్వర్ రెడ్డి, కీ.శే.చీపిరి శ్రీరాములు యాదవ్,కీర్తిశేషులు కావలి భీమయ్య,తదితరుల ఆధ్వర్యంలో వినాయక మండపం ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు. అప్పటి నుంచి నేటి వరకు అనేక తరాలుగా గ్రామస్తులు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు,

భీష్మ కిష్టయ్య నాయకులు చల్ల నరసింహారెడ్డి,చల్ల వెంకటేశ్వర్ రెడ్డి,కీర్తిశేషులు శ్రీరాముల యాదవ్,కావలి భీమయ్య,పంతులు లక్ష్మయ్య, గంటెల శంకరయ్య,కీర్తిశేషులు ఎండి గఫార్,కీర్తిశేషులు చాకలి మైసయ్య, కీర్తిశేషులు చాకలి పెద్ద బాలయ్య, కీర్తిశేషులు వడ్ల నరసింహులు,బాల్ నగర్



యాదయ్య,బాలనగర్ నరసింహులు గౌడ్ తదితరులతో పాటు ప్రస్తుత తరం నాయకులు, గ్రామ పెద్దలు,యువకులు ఈ సంప్రదాయాన్ని కొనసాగించడంలో భాగస్వాములవుతున్నారు.

ప్రస్తుత తరంలో గ్రామ సర్పంచ్ ఎంసీ రాజు (ప్రవిన్),అశోక్,భీష్మ రామకృష్ణ,అప్పన్న,భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చల్ల శ్రీకాంత్ రెడ్డి,చాకలి నరసింహులు,రంగంపల్లి రమేష్, గోదా రమేష్,చందు,షాబాద్ సిద్దు,వట్టెల మల్లేష్ యాదవ్, కాటి మల్లేష్,షాబాద్ మల్లేష్ యాదవ్, చీపిరి చంద్రశేఖర్ (అడ్వకేట్) కందూరి అంజయ్య గౌడ్,ఎండి మీరాజ్, తదితరులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు కలిసికట్టుగా వేడుకలను నిర్వహిస్తున్నారుపార్టీలకు అతీతంగా.. కులమతాలకు అతీతంగారాజకీయ విభేదాలు, వర్గ భేదాలు కనిపించే నేటి రోజుల్లో లింగారెడ్డిగూడెం గ్రామంలో మాత్రం అందరి గణపతి..అందరి పండుగ అనే భావనతో వినాయక చవితి వేడుకలు నిర్వహించడం విశేషం..చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా గ్రామస్తులంతా ఒకే వేదికపై పూజలు, భజనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

దాదాపు 50 ఏళ్లుగా ఒకే గణపతి-ఒకే మండపం అనే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ.. ఐక్యత, సోదరభావం, సామరస్యానికి లింగారెడ్డిగూడెం గ్రామం చక్కటి ఉదాహరణగా నిలుస్తోందని షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన మేధావులు, విద్యావంతులు, రాజకీయ నాయకులు, ప్రజలు అభినందిస్తున్నారు.

విభేదాలు కాదు..ఐక్యతే బలం.పండుగ అంటే అందరూ కలిసి జరుపుకోవడమే అనే సందేశాన్ని లింగారెడ్డిగూడెం గ్రామస్తులు తమ ఆచరణ ద్వారా చాటిచెబుతున్నారు.

**గ్రామ మహిళల ప్రత్యేకత**

గ్రామంలో మహిళలు ప్రతిరోజు వినాయక మండపం దగ్గర ఆవు పేడతో అలకడం,ముగ్గులు వేయడం తో పాటు భక్తి తో బతుకమ్మలు కోలాటాలు అన్నదాన కార్యక్రమంలో భాగ్యస్వాములై గణపతి పూజలు అనంగ నిర్వహిస్తూ.. గ్రామ ఐక్యతకు తోడ్పాటు అందిస్తున్నారు.ఆ గ్రామములో మైనార్టీ నాయకుల ప్రత్యేకతలు,

వినాయక పండుగ సందర్భంగా చందాలు ఇవ్వడం,గ్రామ ఐక్యతకు సహకరించడం, లడ్డువేలం నిర్వహించడం,ఆ కాలం నుండి భజన కార్యక్రమాల్లో పాల్గొని గ్రామ ఐక్యతకు పాటుపడుతున్నారని గ్రామస్తులు యువకులు వారిని అభినందిస్తున్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):** స్వాతంత్ర పోరాటం,నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి,పద్మశాలి ముద్దుబిడ్డ దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ అన్నారు.శివం రోడ్డులోని సంఘం కార్యాలయంలో సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిమర్రి హరి, ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎలగందుల అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల రాములు, కుందెన సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి వనం రమణ, వివిధ డివిజన్ల అధ్యక్షులు గంగిశెట్టి సత్తయ్య, పి.దామోదర్, సాయిని మూర్తి, ఎస్.నరసింగ్ రావు,కే.శ్రీకాంత్, పటేల్ నగర్ ప్రధాన కార్యదర్శి బండారి రాజు తదితరులతో కలిసి వర్కాల కృష్ణ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ విముక్తి కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.

# అక్రమ ఆస్తులను పేదలకు దానం చేస్తేనే 'జాతిపిత'లు

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని నేతలు అడ్డగోలుగా ఆస్తులు కూడబెట్టారని, నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే ఆ అక్రమ ఆస్తులను అమరవీరుల కుటుంబాలకు, నిరుపేదలకు పంచిపెట్టాలని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు.ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన నిజనిర్ధారణ కమిటీ బృందంతో కలిసి ఆయన చేగూరు, మద్దూరు పరిసర ప్రాంతాల్లోని భూములను, కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మీడియా సమావేశంలో మాట్లాడారు.

### ప్రకృతి వనరులు, కాలువల కబ్జా

హిమాయత్ సాగర్ జలాశయానికి వరద నీరు చేరే క్యాచ్‌మెంట్ పరిధిలోని ప్రాంతాల్లో మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, రోహిత్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. చేగూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 433, 213 తదితర ప్రాంతాల్లో ఉన్న లోతైన సహజసిద్ధ 'పాటు కాలువ'ను వేలాది టిప్పర్ల మట్టితో పూడ్చివేసి భూములు ఆక్రమించారని మండిపడ్డారు. గతంలో దీనిని ప్రశ్నించిన స్థానిక రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలపై అధికార బలంతో అక్రమ కేసులు బనాయించారని గుర్తుచేశారు.

### ఉద్యమకారులకు దక్కని గౌరవం -నేతలకే ఫామ్‌హౌస్‌లు:

తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు గత ప్రభుత్వం కనీసం 200 గజాల స్థలం కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. గద్దర్,అందెశ్రీ, జయరాజ్ వంటి ప్రజాకవులను, కళాకారులను అగౌరవపరిచారని,ప్రొఫెసర్ కోదండరాం వంటి మేధావులను అర్ధరాత్రి వేళ ఇళ్ల తలుపులు బద్దలుకొట్టి అరెస్టు చేసిన దుర్మార్గ చరిత్ర గత పాలకులదని ధ్వజమెత్తారు. ఉద్యమం పేరుతో గద్దెనెక్కిన కొందరు నాయకులు మాత్రం వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### త్యాగం చేస్తేనే గుర్తింపు:

స్వాతంత్ర్యోద్యమ కాలంలో వినోబా భావే పిలుపుతో పోచంపల్లి రాంచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి వంటి మహనీయులు వందలాది ఎకరాల భూములను పేదల కోసం భూదానం చేశారని ఆయన గుర్తుచేశారు. "మహాత్మా గాంధీ దేశానికి సర్వస్వం త్యాగం చేసి జాతిపిత అయ్యారు. తాము కూడా తెలంగాణ జాతిపితలం అని చెప్పుకోవాలనుకుంటే,కేసీఆర్ కుటుంబం,వారి అనుచరులు తాము సంపాదించిన అక్రమాస్తులను అమరవీరుల కుటుంబాలకు, కవులకు, పేదలకు రాసివ్వాలి. అప్పుడే ప్రజలు గౌరవిస్తారు" అని స్పష్టం చేశారు.
గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అక్రమంపై ఆధారాలతో సహా నిజాలను ప్రజల ముందుకు తీసుకొస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క నిరుపేద రైతుకు అన్యాయం జరగనివ్వదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిభట్ల సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల జోరు..

**రెండంతస్తులకు అనుమతులు.. ఆరంతస్తుల వరకు నిర్మాణాలు..**

**రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ దందా..**

**అధికారుల మౌనం.?**

**నోటీసులు లేవు.. చర్యలు లేవు..**

**అక్రమ నిర్మాణదారులకు హద్దు అదుపూ లేదా.?**





**ఆదిభట్ల,(ప్రజావినికిడి):** ఆదిభట్ల సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రెండు అంతస్తులకు అనుమతులు తీసుకుని నాలుగు,ఐదు, ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.
అనుమతులు ఒక విధంగా, క్షేత్రస్థాయిలో నిర్మాణాలు మరో విధంగా ఉండటంతో భవన నిర్మాణ నిబంధనలు ఎక్కడ అమలవుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కొన్ని ప్రాంతాల్లో రెసిడెన్షియల్ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని వాటిని కమర్షియల్ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దీంతో పార్కింగ్,ట్రాఫిక్, డ్రైనేజీ, అగ్నిమాపక భద్రత వంటి అంశాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### శ్రీ మిత్ర ఎంక్లేవ్‌లో నిర్మాణాల హడావుడి

ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని శ్రీ మిత్ర ఎంక్లేవ్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలోనే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ అనుమతులు, నిర్మాణంలో ఉన్న అంతస్తులు, వినియోగ విధానం తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

### టీసీఎస్ క్యాంపస్ నిర్మాణాలపైనా అనుమానాలు

ఆదిభట్ల పరిధిలోని టీసీఎస్ క్యాంపస్‌కు సంబంధించిన నిర్మాణాల విషయంలోనూ అనుమతులు, నిబంధనల అమలుపై స్థానికుల్లో ప్రశ్నలు ఉన్నాయి.ఏ నిర్మాణానికి ఎంత మేర అనుమతి ఉంది.? అనుమతించిన విస్తీర్ణం ఎంత.? వాస్తవంగా నిర్మించిన విస్తీర్ణం ఎంత ? భవన వినియోగం అనుమతులకు అనుగుణంగానే ఉందా.? అనే అంశాలను సంబంధిత అధికారులు బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### నోటీసులు ఎక్కడ.? చర్యలు ఎక్కడ.?

అక్రమ నిర్మాణాలపై సాధారణంగా ముందస్తు నోటీసులు, పనులు నిలిపివేత, అనుమతుల పరిశీలన, అవసరమైతే కూల్చివేత వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఆదిభట్ల సర్కిల్‌లో మాత్రం అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చేది లేదని, చర్యలు తీసుకునేది లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై జోనల్ కమిషనర్, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
ఒకవైపు ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు నిబంధనలు రూపొందిస్తుంటే, మరోవైపు క్షేత్రస్థాయిలో సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం ఉంటే మున్సిపల్ నిబంధనలు కాగితాలకే పరిమితమవుతాయన్న విమర్శలు వస్తున్నాయి.

### ఒక్క ఏసీపీకి మూడు సర్కిళ్ల బాధ్యతే కారణమా.?

ఒకే ఏసీపీ పరిధిలో మూడు సర్కిళ్ల బాధ్యతలు ఉండటం వల్ల ఆదిభట్ల సర్కిల్‌పై పర్యవేక్షణ తగ్గుతోందా.? అన్న ప్రశ్న కూడా స్థానికంగా వినిపిస్తోంది. అయితే అక్రమ నిర్మాణాల నియంత్రణ ప్రధానంగా మున్సిపల్/టౌన్




ప్లానింగ్ అధికారుల పరిధిలోని అంశం కావడంతో ఏసిపి బాధ్యతను స్పష్టంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉంది.
అక్రమ నిర్మాణాలకు రాజకీయ, అధికార అండ ఉందా.? లేక అధికారుల పర్యవేక్షణ లోపమేనా.? అన్నది విచారణతో తేలాల్సి ఉంది. ఆదిభట్ల సర్కిల్‌లో అనుమతులు పొందిన భవనాలు, వాస్తవ నిర్మాణాలు, భవన వినియోగం,జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలపై ఉన్నతాధికారులు విజిలెన్స్ అధికారులతో సమగ్ర తనిఖీ నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.అనుమతులకు మించి ఆరంతస్తులు నిర్మిస్తే మాత్రం మౌనమేనా.?

# కాప్రా మున్సిపల్ చర్లపల్లి డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**టిపిఎస్,చైన్మెన్, అసిస్టెంట్లపై అవినీతి ఆరోపణలు.. -దర్జాగా వసూళ్లకు పాల్పడుతున్న మున్సిపల్ సిబ్బంది.. -వీళ్ళని ఆపేవారే లేరా.? అవినీతికి అడ్డూ అదుపు లేదా.?**

**కాప్రా,(ప్రజావినికిడి):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని, మారుతీనగర్, ఎమ్ ఆర్ ఆర్ కాలనీ,బిఎన్ రెడ్డి నగర్,చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు.నిబంధనలను తుంగలోతొక్కి నిర్మాణాలు చేపడుతున్నా అవినీతికి అలవాటు పడ్డ కాప్రా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టి ఫిఎస్,చైన్మెన్, వారి కింది స్థాయి సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు.చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ఆనుకొని గంటల వ్యవదిలో అక్రమ షెడ్లు వెలుస్తున్న చూసి చూడనట్లు వ్యవహారిస్తూ వారి వద్ద నుండి అందినకాడికి డబ్బులు దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.
ఒక వేళ అక్రమంగా నిర్మాణం చేపట్టి డబ్బులు ఇవ్వనిచో వారి పద్ధతి ప్రకారం మొదట వారి కింది స్థాయి ఉద్యోగులను పంపించి తట్ట, బుట్ట, పనిముట్లను తీసుకొని రమ్మంట్టారు, అక్కడికి వెళ్లిన సిబ్బంది బిల్డింగ్ యజమాని దగ్గర ఎంతోకొంత డబ్బులు దండుకొని మా సారుదగ్గరికి వచ్చి మాట్లాడుకోమని చెప్పి వస్తాడు, అప్పటికి సదరు వ్యక్తి రాని యెడల సెకండ్ స్టెప్ తుతూ



మంత్రంగా నోటీసులు జారీ చేస్తారు.అప్పుడు నిర్మాణ దారుడు చైన్మెన్ కో లెక్క టి పి ఎస్ కో లెక్క మాట్లాడుకొని సెటిల్ మెంట్ చేస్తారు అప్పుడు ఎటువంటి అక్రమ నిర్మాణం అయినా పూర్తవుతుంది ఇది నిత్యం జరిగే తంతు.దీనికి వారు చెప్పే సాకు



మాత్రం నోటీసులు ఇచ్చాం త్వరలో యాక్షన్ తీసుకుంటాం.
కాప్రా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ పూర్తిగా అవినీతిలో కూరుకు పోయింది.పేద వాడు పొరపాటున రూల్స్ వ్యతిరేకంగా ఒక చిన్న ఇళ్ళు కట్టుకున్నా, డబ్బులు ఇవ్వకపోయినా ఆ నిర్మాణం కూలి పోవాలిసిందే. చర్లపల్లి డివిజన్ లో చైన్మెన్ ఆగడాలు మిత్తిమీరిపోతున్నాయి,అతని కిందిస్థాయి సిబ్బందితో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వెయ్యాలంటే బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
నగర అభివృద్ధి నియమాలను కాపాడాలిసిన భాద్యత అధికారుల పై ఉన్నప్పటికీ,అదే అధికారులు అవినీతి,నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పరిస్థితి ఎలా దిగజారుతుందో చర్లపల్లి డివిజన్ ఉదాహరణంగా మారింది. ఇప్పటికైనా ఎమ్ ఎమ్ సి కమిషనర్, ఉప్పల్ జోనల్ కమిషనర్,ఉన్నతాధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు మున్సిపల్ నియమ నిబంధనలపై ప్రజల్లో నమ్మకం పునరుద్దరించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరి దీని పై ఉన్నతా ధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.












ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రంగాపూర్,ఇమ్మల్ నర్వ గ్రామాలలో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
విఘ్నేశ్వరుడు విజ్ఞానానికి విజయానికి మార్గదర్శి అని ప్రతి శుభకార్యం మొదలు పెట్టేముందు విఘ్నేశ్వరునికి మొదటి పూజ చేయడం మన సాంప్రదాయమని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.వినాయక చవితిని పురస్కరించుకొని షాద్ నగర్ నియోజకవర్గంలోని రంగాపూర్,ఇమ్మల్ నర్వ గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మల్ నర్వ సర్పంచ్ లలిత గోపాల్,మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,మాజీ ఎంపిటిసి బాల్ రాజ్,నాయకులు ఇంద్రశేన రెడ్డి,అజయ్,శివ చారి, రంగపూర్ గణేష్,అవినాష్, నవీన్,అశోక్, రవి,కుమార్,మురళి, చెన్నయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ కళాశాల ఏర్పాటుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

## జిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర

**వాజేడు, సెప్టెంబర్ 22,(ప్రజావినికిడి):**
వాజేడు మండల కేంద్రంలో సోమవారం జిఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిఎస్పీ మండల అధ్యక్షులు పద్దం సుధాకర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ,5వ షెడ్యూల్ భూ భాగమైన భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటుకై ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.న్యాయ విద్యతోనే ఆదివాసి యువత ఆదివాసి చట్టాలపై జీవోలపై అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం తరఫునుండి రిపిటీషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు అడవిని భూమిని నీటిని నమ్ముకొని జీవిస్తుంటే ఏజెన్సీ ప్రాంతంలోకి గిరిజనేతర్లు అక్రమంగా వచ్చి ఆదివాసి చట్టానికి విరుద్ధంగా ఆదివాసి భూములపై రాజకీయ



పార్టీల అండదండలతో ఆదివాసీల భూములపై కన్ను వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకే నేటి ఆదివాసి యువత కోసం భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే ఆదివాసి యువత ఆదివాసి చట్టాలపై జీవోలపై అవగాహన కల్పించుకుని తమ భూములకు తామే రక్షణగా ఉంటారని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో బూర్జ రాజకీయ పార్టీలను బహిష్కరించాలని ఆ బూర్జవ రాజకీయ పార్టీల వల్లనే ఆదివాసి చట్టాలు అమలు కావటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్వతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ ఆదివాసి చట్టాలు జీవోలు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతం నుండి బూర్జివ రాజకీయ పార్టీలను భూస్థాపితం చేయాలని అప్పుడే ఆదివాసి చట్టాలు అమలుకు నోచుకుంటాయని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో వలస నిరోధిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వలసలను అరికట్టాలని లేదంటే ఏజెన్సీ ప్రాంతం మొత్తం మైనార్టీలో పడిపోయే ప్రమాదం ఉందని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరులు వచ్చి చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేసేవరకు ఆదివాసి యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, సురేష్,కారం రాజబాబు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కమ్యూనిటీ హాల్ ను వారి అవసరాలకే వినియోగించాలి.

**విహెచ్ పిఎస్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు**

**హయత్ నగర్,(ప్రజావినికిడి):**
హయత్ నగర్ మండల కార్యాలయ ఆవరణలో నిర్మించిన వికలాంగుల కమ్యూనిటీ హాల్ ను వికలాంగుల అవసరాల కోసమే వినియోగించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పిఎస్) కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు డిమాండ్ చేశారు.
వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీ వాణిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,




2013లో బీఎంపీఆర్వై నిధుల కింద హయత్ నగర్ మండల కార్యాలయ క్యాంపస్లో వికలాంగుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించినట్లు తెలిపారు.
అయితే ప్రస్తుతం ఆ భవనాన్ని 108 సిబ్బంది వినియోగించుకుంటున్నారని, దీంతో వికలాంగుల సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇతర హాళ్లను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను తిరిగి వారి అవసరాలకే కేటాయించాలని అధికారులను కోరారు.
ఇప్పటికైనా అధికారులు స్పందించి వికలాంగుల కమ్యూనిటీ హాల్ ను వారి అవసరాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కరించకపోతే విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు.

# కాటేదాన్, మైలార్దేవపల్లి డివిజన్లలో 78 గణేష్ మండపాలను సందర్శించిన రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 21:** సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో యువత పాత్ర కీలకమని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్, మైలార్దేవపల్లి డివిజన్ల పరిధిలోని పలు గణేష్ మండపాలను రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి శ్రీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సందర్శించారు. గణనాథులని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని వినాయకుడిని ప్రార్థించారు.
గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్లు, యువజన సంఘాల నిర్వాహకులను కార్తీక్ రెడ్డి అభినందించారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పాత్ర



పోషించాలని ఆయన అన్నారు.భక్తి, ఐక్యత, సేవాభావంతో ఉత్సవాలను కొనసాగించాలని కోరారు.
డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్,శ్రీ గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించి బైకులపై సుమారు 78 వినాయక మండపాలను సందర్శించారు. మండప నిర్వాహకులు, యువత,



భక్తులను కలిసి ఉత్సవాల నిర్వహణపై అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, మైసి రెడ్డి,రఘు యాదవ్,రాజేష్ యాదవ్,కొంపల్లి జగదీష్, నాయకులు అనిల్, వెంకటరమణ, రామకృష్ణ,కార్తీక్, నాని,రాజేష్, శశికుమార్, సంతోష్ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌నగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**సరూర్‌నగర్,(ప్రజావినికిడి): సెప్టెంబర్ 21:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భగత్‌సింగ్‌నగర్‌లోని శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఈ కార్యక్రమం జరిగింది.నిర్వాహకుడు కోర్ట్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పొన్నం రవిచంద్ర, ఎన్. ధన్‌రాజ్‌గౌడ్, బి.శంకర్‌యాదవ్,జర్నలిస్టులు పి.అశోక్ కుమార్ గౌడ్,సానెం శ్రీనివాస్‌గౌడ్, నంబి పర్వతాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వారు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.
గణనాథుని దర్శనానికి వచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు భక్తి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని,ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు.
ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులను వారు అభినందించారు.
అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన స్థానికులు, యువత, భక్తులకు నిర్వాహకుడు కోర్ట్ల రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల విజ్ఞప్తికి వెంటనే స్పందించి చాకలి ఐలమ్మ విగ్రహం ఇప్పించిన రవీందర్ యాదవ్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండలం నిర్దవెళ్ళి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలనే రజక సంఘ సభ్యుల కోరికను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన వెంటనే స్పందించి విగ్రహాన్ని సమకూర్చి అందించారు.



రజక సంఘం విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి తమకు అండగా నిలిచిన రవీందర్ యాదవ్‌కు గ్రామస్తులు,రజక సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,ప్రజలు ఏ సమస్యతో వచ్చినా తన వంతు సహాయం చేసేందుకు ముందుండే రవీందర్ యాదవ్ సేవా భావం అభినందనీయమని కొనియాడారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల పట్ల గౌరవంతో వ్యవహరిస్తూ,వారి అవసరాలను తెలుసుకుని తనకు సాధ్యమైన సహాయం అందించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు.చాకలి ఐలమ్మ విగ్రహం కోసం రజక సంఘం కోరిన వెంటనే స్పందించి సహకరించడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. రవీందర్ యాదవ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఉమాపతి, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పల్లాటి సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు తోట వెంకటేష్,వార్డు సభ్యులు తోట చెన్నయ్య, సీనియర్ నాయకులు గుత్తి రంగయ్య,సిలువేరు మల్లయ్య, చాకలి జంగయ్య,బండ నిరంజన్,బోడ రాములు,పట్నం మహేందర్,పినమోని రాము, కొత్తపేట కుమార్,బడ్క శీను,ఎర్గమోని శ్రీశైలం,రజక సంఘ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలపై ఐటిడిఏ పీవోకు వినతి

**వాజేడు, సెప్టెంబర్ 22,(ప్రజావినికిడి):**
ఆదివాసీ నవ నిర్మాణ సేన నాయకులు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పై ఏటూరునాగారం ఐటిడిఏ పి.ఓ, లెనిన్ వత్సల్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ విద్యార్థులు చదువు సరిగా అందక, ఉపాధ్యాయులు లేక,సరైన సౌకర్యాలు లేకపోవడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేర్కొన్నారు. అలాగే వాజేడు మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ



పాఠశాలలో మూడు సంవత్సరాల నుండి హిందీ, బయాలజీ, సోషల్ సబ్జెక్ట్ లకు సంబంధించిన ఉపాధ్యాయులు లేక పాఠాలు సరిగా బోధించక పిల్లలు చదువుకోవడం ఇబ్బందిగా ఉందని,చదువు సరిగా రాక ఏజెన్సీ పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఏటూరునాగారం తరలించిన గురుకుల పాఠశాలను వెంటనే వాజేడుకు తరలించాలని, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లేని పక్షంలో ఆదివాసీ ఏఎన్ఎస్ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో, పిల్లలతో భారీ ఎత్తున ఐటిడిఏ ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు పాయం అజయ్, ఏఎన్ఎస్ వాజేడు మండల నాయకు తల్లడి ప్రసాద్,తల్లడి సంతోష్,కోరం మనోజ్,పీర్ల రవిరాజు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పల్లిలో గణేష్ మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన కార్తీక్ రెడ్డి





**శంషాబాద్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 21:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శంషాబాద్ పరిధిలోని సుల్తాన్‌పల్లిలో పలు గణేష్ మండపాలను రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి శ్రీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న సుల్తాన్‌పల్లి యువజన సంఘాల నిర్వాహకులను కార్తీక్ రెడ్డి అభినందించారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు.భక్తి, ఐక్యత, సేవాభావంతో ఉత్సవాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోహన్ రావు, మాజీ జడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్,బీఆర్ఎస్ నాయకులు వీరాచారి, రాజశేఖర్ గౌడ్, శేఖర్ ముదిరాజ్, బుర్కుంట మహేష్, దేవేందర్, బషణం, రాఘవేందర్, దీపక్,శ్రీకాంత్, వంశీ,తేజు, బాలు,ధనుష్ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):** అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ రాజయ్య గల్లిలో సుమారుగా 27 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు, విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి పటేల్ నగర్ లో స్థానిక సమస్యలను తెలుసుకొని మంచినీటి సమస్య,వీధి దీపాల సమస్యలను అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు డీజీఎం కృష్ణ, డిఈ ప్రవీణ్, ఏఈ పవన్,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, బీఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లు-వెలమల చేతుల్లో ఉన్న భూములను పేదలకు పంచుతాం

**ప్రతి బీసీ కుటుంబానికి 2 ఎకరాల భూమి**

**ఉచితాల ఉచ్చులో పడొద్దు...**

**రాజ్యాధికారమే మన బతుకులను మారుస్తుంది**

**కొందుర్గు మండలానికి చేరుకున్న తీన్మార్ మల్లన్నకు ఘన స్వాగతం**







**కుందుర్గు, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 21:** తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర కొందుర్గు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లన్నకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొందుర్గు సెంటర్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పేదలు,బీసీల బతుకుల్లో ఆశించిన మార్పు రాలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీసీలు తమ రాజకీయ హక్కుల కోసం ఏకమై రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు.

**రెడ్లు-వెలమల వద్ద ఉన్న భూములు పేదలకు పంచుతాం**

తెలంగాణలో కోటి ఎకరాల భూమి రెడ్లు,వెలమల చేతుల్లో కేంద్రీకృతమయ్యాయని,వారి చేతుల్లో ఉన్న భూములను గుంజుకొని పేదలకు పంచాలన్నదే తమ విధానమని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బీసీ కుటుంబానికి రెండు ఎకరాల భూమి అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని చెప్పారు. కేసీఆర్,రేవంత్ రెడ్డి వంటి రాజకీయ నాయకుల వద్ద వందల ఎకరాల భూములు ఉన్నాయని,ఆ భూములన్నీ కష్టపడి సంపాదించినవేనా అని ప్రశ్నించారు. రాష్ట్ర సంపద, భూములపై పేదలు,బీసీలకు సమాన హక్కు ఉండాలని పేర్కొన్నారు.

**ఉచితాల ఉచ్చులో పడొద్దు-'కోడి పిల్లల కథ'తో సందేశం**

పాలకులు ఇచ్చే తాత్కాలిక ఉచితాలు, హామీలకు ఆశపడి ప్రజలు తమ హక్కులను కోల్పోవద్దని మల్లన్న సూచించారు. ఈ సందర్భంగా కోడి పిల్లల కథను ఉదాహరణగా చెబుతూ ప్రజలకు సందేశమిచ్చారు. కోడి తన పిల్లలకు స్వతంత్రంగా బతకడం, ఆహారం సంపాదించుకోవడం,శత్రువుల నుంచి తమను తాము రక్షించుకోవడం నేర్పిస్తుందని,అయితే పాలకులు చల్లే నూకలకు ఆశపడి ఒకేచోట ఉండిపోతే చివరకు స్వేచ్ఛను కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. ఉచితాలపై ఆధారపడకుండా ప్రజలు తమ కాళ్లపై తాము నిలబడి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అడ్డుకుంటున్నారు?**

రెడ్డి, వెలమ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు బీసీలు అడ్డుకోలేదని మల్లన్న అన్నారు. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంలో కోర్టు కేసులతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. బీసీల జనాభాకు అనుగుణంగా రాజకీయ,విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

**2028లో బీసీ సీఎం లక్ష్యం**

తెలంగాణలో బీసీలు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని మల్లన్న పిలుపునిచ్చారు. 2028లో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని ప్రకటించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన వ్యాఖ్యానించారు

**బీసీలు అంత ఏకం కావాలి**

కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయని మల్లన్న విమర్శించారు. ముదిరాజ్, యాదవ, పద్మశాలి,గౌడ్, మున్నూరు కాపు,చాకలి, మంగళి,కుమ్మరి, కమ్మరి సహా బీసీ వర్గాలతో పాటు మాదిగ,మాల, గిరిజన,ఆదివాసీ వర్గాలు రాజకీయంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీసీలు తమ రాజకీయ హక్కులను సాధించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతుగా నిలవాలని, 'కత్తెర గుర్తు'కు మద్దతు ఇవ్వాలని కోరారు.

**కొందుర్గు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోవడం దారుణం**

కొందుర్గు ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మల్లన్న ఆసుపత్రిలో కనీస వైద్య సదుపాయాలు, అవసరమైన సంఖ్యలో డాక్టర్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వ్యవస్థను తక్షణమే బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

**కొందుర్గు -షాద్‌నగర్ రోడ్ల దుస్థితిపై ఆగ్రహం**

కొందుర్గు నుంచి షాద్‌నగర్ వరకు రోడ్లు గుంతలమయంగా మారాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పించలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్ల మరమ్మతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

**బీసీలు ఓటు బ్యాంకులు కాదు..**

**రాజ్యాధికారాన్ని నిర్ణయించే శక్తిగా మారాలి.**

బీసీలు,ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీ వర్గాలు కేవలం ఇతర పార్టీలకు ఓట్లు వేసే వర్గాలుగా మిగిలిపోకుండా తమ రాజకీయ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలని మల్లన్న పిలుపునిచ్చారు. 2028లో బీసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా బీసీలు ఏకమై తెలంగాణలో రాజకీయ మార్పు కోసం పనిచేయాలని కోరారు.

## వీవీ నగర్‌లో గణనాథుడికి ప్రత్యేక పూజలు

### జర్నలిస్టులను సన్మానించిన మద్దెల సునీల్‌బాబు



**గడ్డి అన్నారం,(ప్రజావినికిడి): సెప్టెంబర్ 21:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని వీవీ నగర్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 8వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్‌బాబు సమక్షంలో జర్నలిస్టులు పి. అశోక్ కుమార్ గౌడ్,సానేం శ్రీనివాస్ గౌడ్, నంబి పర్వతాలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం సునీల్‌బాబు జర్నలిస్టులను శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ పథకాలు, సామాజిక కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని సునీల్‌బాబు పేర్కొన్నారు. ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ కాలనిలో ఘనంగా గణేష్ నవరాత్రులు



**ఎల్బీనగర్, సెప్టెంబర్21: (ప్రజావినికిడి):** పెద్దంబర్ పెట్ డివిజన్ పరిధిలోని గ్రీన్ వుడ్ కాలనిలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 7 వరోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి సామూహికంగా పూజలు నిర్వహించారు. చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువత,పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. యువత ప్రత్యేక ఉత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభ తీసుకువచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు జక్క గణేష్ రెడ్డి పేర్కొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి





**శంషాబాద్, (ప్రజావినికిడి): సెప్టెంబర్ 21,** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆకాంక్షించారు. శంషాబాద్ మండల పరిధిలోని నర్ఖూడ గ్రామంలోని మున్నూరు కాపు వినాయక మండపం, ముదిరాజ్ సంఘం వినాయక మండపం, యాదవ సంఘం వినాయక మండపం,రాధా లక్ష్మీబాయి కాలనీ వినాయక మండపం,శ్రీ చైతన్య యువజన సంఘం వినాయక మండపాలను సందర్శించారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక్ రెడ్డిని గణేశ్ మిత్రమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,సకల శుభాలు కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బురుకుంటా సతీష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, మొహమ్మద్ గౌస్, నీరటి కృష్ణ, బురుకుంట మహేష్,సిహెచ్ మహేష్,చెక్కల చంద్రశేఖర్, చెంగలి సాయికుమార్, నీరటి శ్రీనివాస్, నీరటి శ్రీశైలం, పర్వతం ప్రభు, పర్వతం వినోద్, దేవేందర్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి స్ఫూర్తిదాయకం కొండా లక్ష్మణ్ బాపూజీ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి**

**పద్మశాలి సంఘం,కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన కీలక పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు.

తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆయన త్యాగం, నిబద్ధత,ప్రజాసేవ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం,షాద్ నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్,కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్,హెల్త్ మోటివేటర్ జక్కుల శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, వి.రామారావు,మందారం నరసింహులు,ట్రెజరర్ గోర్ల రాము,జంగయ్య,బాలస్వామి, బి.నర్సింలు లతో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ముబారక్,దర్శన్,కౌన్సిలర్లు బచ్చలి నరేష్,జమాల్పూర్ చందు,ఖదీర్,హాజిపల్లి సర్పంచ్ కుమార్,వార్డు మెంబర్ విష్ణు, నవీన్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

## గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి..

**9వ వార్డులో ఘనంగా వినాయక ఉత్సవాలు.. పూజల్లో పాల్గొన్న: కౌన్సిలర్ ప్యాట అశోక్,మిత్ర బృందం..**







**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్ నగర్ పట్టణంలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానిక కౌన్సిలర్ మిత్ర బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు,ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు ప్రజల మధ్యఐక్యత,ఆత్మీయతను,సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత,ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలందరికీ మంచి జరగాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని 9వ వార్డు కౌన్సిలర్ ప్యాట అశోక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వంగ శంకర్ రెడ్డి,బాలయ్య,ప్రభాకర్ రెడ్డి, మల్చలం రమేష్,బాల రాజేష్,చందు,అనిల్ చారి మిత్రబృందం,ఉత్సవ కమిటీ సభ్యులు,తదితర భక్తులు పాల్గొన్నారు.

## మిత్రానగర్ గణపతి మండపం లో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి





**ఘట్కేసర్,(ప్రజావినికిడి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడ మిత్రానగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా చిన్నారులు పయ్యావుల శ్రీజ, పయ్యావుల శ్రీఘ్నశ్రీ లు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను షాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సలహాదారులు, మాజీ వార్డ్ మెంబర్ పయ్యావుల లక్ష్మి జానకిరాములు, అధ్యక్షులు పయ్యావుల సంతోష్,ప్రధాన కార్యదర్శి ఇల్లేందుల ఆంజనేయులు గుప్తా, ఉపాధ్యక్షులు జంపాల వీరేశం , కోశాధికారి ప్రొద్దుటూరు వెంకటేశం గుప్తా, జాయింట్ సెక్రటరీ పయ్యావుల ప్రశాంత్,ఉత్సవ కమిటీ కన్వీనర్ పయ్యావుల సతీష్, కో కన్వీనర్లు మంగలి అనిల్, కొలనుపాక ప్రభాకర్,తనోజ్ కుమార్, మహేష్,శ్రీను, వరుణ్ కమిటీ కార్యదర్శులు రాసకచుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జాఫర్‌గూడలో వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**హైదరాబాద్, (ప్రజావినికిడి):** అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు ముఖ్య అతిథిగా 'అంతర్ముఖం' హీరో డా.గంగి మల్లేష్ రాంపల్లి దయారా, జాఫర్‌గూడ: విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి నామస్మరణతో జాఫర్‌గూడ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందిరాంపల్లి దయారలోని జాఫర్‌గూడ కాలనీలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గణపతి బప్పా మోరియా..జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై అనే నినాదాలతో కాలనీ వీధులు మార్మోగాయి. భక్తుల ఆనందోత్సాహాల మధ్య గణనాథుడికి వీడ్కోలు పలికిన ఈ వేడుకలు భక్తి, ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచాయి.

ఈ కార్యక్రమానికి 'అంతర్ముఖం' సినిమా హీరో, మిస్టర్ ఇండియా ఇంటర్నేషనల్ 2025 విజేత, మాజీ సర్పంచ్ డా.గంగి మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,






స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం కలగాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించే గొప్ప సంప్రదాయంగా కొనసాగుతున్నాయి. ఒకే చోట చేరి పూజలు నిర్వహించడం, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం, నిమజ్జన వేడుకల్లో కలిసిమెలిసి పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య స్నేహభావం మరింత బలపడుతుంది.జాఫర్‌గూడ కాలనీలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు భక్తి ప్రపత్తులతో పాటు సామూహిక ఆనందానికి వేదికగా నిలిచాయి. గణనాథుడి ఆశీస్సులతో కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.

# భక్తి శ్రద్ధలతో గణనాథుని ప్రత్యేక పూజలు..



**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):**
సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ కాలనీలో తాటి రవికుమార్ అలాగే వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా సిఎంసి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,కమిటీ సభ్యులు బస్వరాజు, నరహరి, లక్ష్మణ్,శేషు, నగేష్,కుమార్, శేఖర్ గౌడ్, సాయి,సుజి, కృష్ణ రోహన్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత.. పోలీసులతో ఉత్సవ సమితి ఘర్షణ.. బారికేడ్లు తొలగింపు!

**సెప్టెంబర్ 21 (ప్రజావినికిడి):**
హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనం అంశం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హుస్సేన్‌సాగర్‌లో ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

వివరాల్లోకి వెళితే.. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉత్సవ సమితి ప్రతినిధులు అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కొన్ని బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఈ తోపులాటలో కొందరు పోలీసులు కిందపడిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన ఉన్నతాధికారులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి



తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

మరోవైపు తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే పర్యావరణ పరిరక్షణ కోసం హుస్సేన్‌సాగర్‌లో, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఇందులో భాగంగానే ట్యాంక్‌బండ్‌పై నుంచి విగ్రహాలను నేరుగా సాగర్‌లో వేయకుండా 10 అడుగుల రైలింగ్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నిమజ్జనం నిషిద్ధమంటూ ఫ్లెక్సీలను కూడా పెట్టారు.

అయితే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో మట్టి, పర్యావరణ హిత విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా కృత్రిమ కొలనులను (బేబీ పాండ్స్) ఏర్పాటు చేస్తున్నారు.

అయినప్పటికీ ఈ ఏర్పాట్లను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్యాంక్‌బండ్ అనేది సంప్రదాయ నిమజ్జన ప్రాంతమని, అక్కడే కార్యక్రమానికి అనుమతించాలని డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోతే తామే సొంతంగా క్రేన్లు తెచ్చి నిమజ్జనాలు చేస్తామని ఆదివారమే హెచ్చరించింది.

మొత్తంమీద ఒకవైపు కోర్టు ఆదేశాలు, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, మరోవైపు సంప్రదాయం పేరుతో ఉత్సవ సమితి పట్టుదల మధ్య హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం అంశం మరోసారి వివాదాస్పదంగా మారింది. ఈ ప్రతిష్టంభన ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేదే లేదు..

## చంద్ర శేఖర్ పంతులు..



**నాగోల్,(ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయాలు, సమస్యల పట్ల కిసాన్ మూర్చ రాష్ట్ర కార్యదర్శి ఏళ్లపంతులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.రైతుల శ్రేయస్సును విస్మరించవద్దని, తక్షణమే వారికి పూర్తి స్థాయిలో అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ('ఖబడ్దార్' అంటూ) ఈ సందర్భంగా ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు చేశారు.రైతులకు అండగా ఉండటం అనేది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రభుత్వం ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఏపీలో 4 రోజులు భారీ వర్షాలు

**విజయవాడ సెప్టెంబర్ 21(ప్రజావినికిడి):**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రస్తుతం కేంద్రీకృతమై ఉన్న అల్పపీడనం మంగళవారానికి వాయుగుండంగా బలపడనుందని, దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొడతాయని స్పష్టం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, మంగళవారం (సెప్టెంబర్ 22) నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరగనుంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని తెలిపింది.బుధవారం (సెప్టెంబర్ 23) నాటికి వర్షాల ప్రభావం మరింత పెరగనుంది. అల్లూరి, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో సైతం కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వివరించింది.ఈ నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. అందువల్ల మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వేటకు వెళ్లరాదని స్పష్టంగా సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ప్రజలు ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటనలను గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# జనసేనలోకి వైసీపీ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

**కాకినాడ సెప్టెంబర్ 21 (ప్రజావినికిడి):**
కాకినాడ జిల్లాలో అధికార వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు. సోమవారం సాయంత్రం పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పవన్ వారికి సూచించారు.

ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో ఇళ్ల స్థలాల పేరుతో భారీగా కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏమాత్రం పనికిరాని భూములను అధిక ధరలకు కొనుగోలు చేసి లబ్ధిదారులకు కేటాయించారని, ఆ స్థలాలు ఇప్పటికీ నిరుపయోగంగానే



ఉన్నాయని విమర్శించారు. పార్టీలో తనలాంటి సీనియర్లకు సరైన గౌరవం దక్కలేదని, గతంలో తన వయసును ఉద్దేశించి కూడా జగన్ మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాలు, ముఖ్యంగా పవన్ కళ్యాణ్ నాయకత్వం నచ్చి ఎలాంటి పదవులు, హామీలు ఆశించకుండా జనసేనలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.

వరుపుల సుబ్బారావుతో పాటు పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల నుంచి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జనసేనలో చేరారు. వీరిలో పెద్దాపురం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సామర్లకోట మాజీ మున్సిపల్ ఛైర్మన్ గంగిరెడ్డి అరుణ, పలువురు మాజీ కౌన్సిలర్లు ఉన్నారు.కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కల్యాణం శివశ్రీనివాస్, ఇతర జనసేన నేతలు పాల్గొన్నారు. తాజా చేరికలతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేన మరింత బలపడినట్లయింది.

# రామ మందిరంలో భారీ కుంభకోణం : 105 సార్లు విరాళాల చోరీ

**సెప్టెంబర్ 21(ప్రజావినికిడి):**
అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో ఏకంగా 105 సార్లు విరాళాల అపహరణ జరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టుకు సిట్ తన నివేదికను సమర్పించింది.



సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసుకు సంబంధించిన సిట్ నివేదికలోని కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా విరాళాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా రశీదులు జారీ చేసి, ఆ నగదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరుస్తారు. అయితే, ఈ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం దర్యాప్తు తుది దశకు చేరుకుందని, సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉందని మెహతా కోర్టుకు వివరించారు.ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామ్ శంకర్ యాదవ్ ఉన్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో రామ్ మందిర్ ట్రస్టులో కీలక మార్పులు చేశారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలు తప్పుకున్న అనంతరం, ఆలయ పరిపాలన కోసం సీఈఓ నేతృత్వంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నూతన సీఈఓగా నియమించారు. కాగా, సిట్ నివేదిక ప్రతిని తమకు అందజేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

# విజయవాడలో 'శాప్' వద్ద ఉద్రిక్తత..

## టీచర్లు వర్సెస్ వైసీపీ.. తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు ఫైర్

**విజయవాడ సెప్టెంబర్ 21(ప్రజావినికిడి):**
విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు దాడికి యత్నించారన్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని, అలాంటి చర్యలకు పాల్పడేవారి తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. గురువులపై దాడులకు దిగడాన్ని ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తీరుతామని స్పష్టం చేశారు.

**శాప్ కార్యాలయం వద్ద ఏం జరిగింది?**

మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ నేతలు కొద్ది రోజులుగా విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయని, తమ సర్టిఫికెట్లు, సాధించిన పతకాలు అన్నీ నిజమైనవని స్పష్టం చేసేందుకు స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయానికి చేరుకున్నారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్, ఎండీలను




కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకోవాలని, వినతిపత్రం సమర్పించాలని వారు భావించారు.

అయితే, అదే సమయంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శాప్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు కూడా తమకు న్యాయం చేయాలని, తమపై నిరాధార ఆరోపణలు మానుకోవాలని ప్రతి నినాదాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోటాపోటీ నినాదాలతో ఆ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.

**వైసీపీపై నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు**

వైసీపీ రోజురోజుకూ మరింత దూకుడుగా, అరాచకంగా వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. "విజయవాడలో గురువుల మీద రౌడీలు దాడులు చేస్తున్నారు. దీన్ని చూస్తూ ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండదు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు. విజయవాడలో సాక్షి రిపోర్టర్ ప్రమేయంతో ఒక ఉపాధ్యాయుడిపై జరిగిందని, వైసీపీ తీరు అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు.

సమస్యలుంటే చట్టపరంగా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని, అంతేకానీ భౌతిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులపై రౌడీలను ఉసిగొల్పడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని హితవు పలికారు. గత ప్రభుత్వంలోనూ ఇదే విధంగా రౌడీయిజం, అరాచకాలతో పాలన సాగిందని, కుప్పంలో తనను సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాలపై ప్రతిపక్షానికి దమ్ముంటే ఆధారాలతో అసెంబ్లీకి రావాలని, అక్కడ తమ వద్ద ఉన్న ఆధారాలతో వారి నోరు మూయిస్తామని సవాల్ విసిరారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ పరిణామాలతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వెంకీ 'ఆదర్శ కుటుంబం' నుంచి ఫస్ట్ సింగిల్.. డేట్ ఫిక్స్!



విక్టరీ వెంకటేశ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని మొదటి పాట 'నారాయణమ్మ'ను రేపు(సెప్టెంబర్ 22న) విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రంలోని 'నారాయణమ్మ' పాటను రామజోగయ్య శాస్త్రి రాశారు. ఇది ఒక మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్‌గా ఉండబోతోందని చిత్రబృందం తెలిపింది. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ పాట ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై వెంకటేశ్ అభిమానుల్లో, సాధారణ ప్రేక్షకుల్లో భారీ ఆశలు నెలకొని ఉన్నాయి.హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకటేశ్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో ఇద్దరు భామలు నివేదా పేతురాజ్, డింపుల్ హయాతి ప్రత్యేక పాత్రల్లో అలరించనున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, 'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రారంభమైన 'ది ప్యారడైజ్' జాతర.. రికార్డు స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్!



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంపై నెలకొన్న భారీ అంచనాలకు తగ్గట్టే అడ్వాన్స్ బుకింగ్స్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ గురువారం సినిమా విడుదల కానుండగా, నైజాం ప్రాంతంలో ప్రారంభమైన బుకింగ్స్ పోటెత్తాయి. బుకింగ్స్ మొదలైన కొద్ది సమయంలోనే రూ.1 కోటికి పైగా గ్రాస్ వసూలైనట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.గత రాత్రి డిస్ట్రిక్ట్ యాప్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించగా, ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. లక్షకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. దీంతో పలు షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులతో నిండిపోవడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను స్పష్టం చేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి అడ్వాన్స్ బుకింగ్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ స్థాయిలో స్పందన రావడం చూసి చిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తోంది.బ్లాక్‌బస్టర్ చిత్రం 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్'పై మొదటి నుంచి అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈసారి కూడా విభిన్నమైన కథాంశంతో, బలమైన యాక్షన్ ఎలిమెంట్స్‌తో శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. నాని గత చిత్రాలకు భిన్నమైన గెటప్‌లో కనిపించనుండటం కూడా అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేసింది. ఈ చిత్రంలో నానికి జోడీగా కయాదు లోహర్ నటిస్తుండగా, సీనియర్ నటుడు మోహన్ బాబు ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు.
సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో అభిమానుల కోసం ఓ ప్రత్యేక సర్‌ప్రైజ్ కూడా ప్లాన్ చేసినట్లు చిత్రబృందం ప్రకటించడంతో ఈ కార్యక్రమంపై కూడా ఆసక్తి పెరిగింది. రాఘవ్ జుయల్, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# పెరుగుతున్న విడాకుల సంస్కృతిపై కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు



దేశంలో విడాకులపై చర్చ పెరుగుతున్న వేళ నటి కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారుతున్న సంబంధాలు, ప్రేమ, పెళ్లిపై నేటి తరం ఆలోచనా విధానంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇంటర్నెట్‌లో కనిపించే జీవితాలతో తమ జీవితాలను పోల్చుకోవడం వల్ల దంపతులపై అదనపు ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు.సోషల్ మీడియాలో ప్రేమ, పెళ్లి, ఆనందానికి సంబంధించిన ఎన్నో పోస్టులు కనిపిస్తుంటాయి. అయితే అవి ప్రతి ఒక్కరి నిజ జీవితాన్ని ప్రతిబింబించకపోవచ్చు. అందంగా కనిపించే ఫొటోలు, సంతోషకరమైన క్షణాలనే ఎక్కువగా పంచుకోవడంతో.. సంబంధాల్లో సమస్యలు, ఇబ్బందులు బయటకు కనిపించవు. దీంతో ఇతరుల జీవితాలతో తమ జీవితాలను పోల్చుకోవడం మొదలవుతుందని కాజల్ పేర్కొన్నారు.ముఖ్యంగా ప్రముఖుల వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియా నిఘా ఎక్కువగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతి విషయంపైనా వచ్చే కామెంట్లు, విమర్శలు సంబంధాలపై ఒత్తిడిని పెంచుతున్నాయని తెలిపారు. ఈ ప్రభావం మహిళలపై మరింత ఎక్కువగా ఉంటుందని గతంలోనూ కాజల్ మాట్లాడారు.ప్రేమ సంబంధాల గురించి కాజల్ గతంలోనూ తన అభిప్రాయాలను వెల్లడించారు. జీవితంలో సంతోషం పూర్తిగా ప్రేమ లేదా వివాహ బంధంపైనే ఆధారపడకూడదని ఆమె చెప్పారు. భర్త గౌతమ్ కిచ్లుతో తన అనుబంధం గురించి కూడా పలు సందర్భాల్లో మాట్లాడారు.ప్రస్తుతం విడాకులపై ఆమె చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి. మారుతున్న అంచనాలు, సోషల్ మీడియా ప్రభావం, ఆధునిక జీవనశైలి.. ఇవన్నీ నేటి సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయని కాజల్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

# శర్వానంద్ కోసం శ్రీను వైట్ల కొత్త ఫార్ములా?

టాలీవుడ్‌లో తనదైన కామెడీ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న డైరెక్టర్ శ్రీను వైట్ల కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో శర్వానంద్‌తో చేస్తున్న జార్జ్ క్రిష్‌పై ప్రత్యేకమైన అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈసారి శ్రీను వైట్ల తన రెగ్యులర్ ఫార్ములాకే మరో కొత్త టచ్ ఇచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా యాక్షన్, కామెడీ, హీరోయిజం చుట్టూ తన కథలను నడిపించిన ఆయన.. ఈసారి హీరో క్యారెక్టరైజేషన్‌కు సైంటిఫిక్ బ్యాక్‌డ్రాప్‌ను జోడించినట్లు తెలుస్తోంది.
జార్జ్ క్రిష్‌లో శర్వానంద్ జూనియర్ సైంటిస్ట్‌గా కనిపించబోతున్నాడట. ఈ క్యారెక్టర్ ను కేవలం హీరో చేసే జాబ్ లాగా కాకుండా, కథలోని కీలకమైన అంశంగా డిజైన్ చేసినట్లు సమాచారం. మామూలుగా కమర్షియల్ సినిమాల్లో హీరోలను పోలీస్, గ్యాంగ్‌స్టర్, బిజినెస్‌మ్యాన్, మాస్ లీడర్ వంటి పాత్రల్లో చూడటానికి అలవాటు పడిన ఆడియన్స్ కు జూనియర్ సైంటిస్ట్ క్యారెక్టర్ కొత్త అనుభూతినిచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సైంటిఫిక్ నేపథ్యాన్ని శ్రీను వైట్ల తనదైన ఎంటర్టైనింగ్ ట్రీట్‌మెంట్‌తో మిక్స్ చేస్తే ఎలాంటి సిట్యువేషనల్ కామెడీ పుడుతుందనేది ఆసక్తికరంగా మారిందిఅంతేకాదు.. ఈ సినిమా కోసం శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపించబోతున్నాడని ఇప్పటికే పలు వార్తలొచ్చాయి. సాధారణంగా మేకోవర్ అనగానే హీరో లుక్ మార్పుగా మాత్రమే చూస్తాం. కానీ జార్జ్ క్రిష్‌లో శర్వానంద్ లుక్ కూడా ఆయన పోషిస్తున్న జూనియర్ సైంటిస్ట్ పాత్ర స్వభావానికి తగ్గట్టుగానే ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. అంటే ఈ సినిమాలో హీరో ఇమేజ్ కంటే క్యారెక్టరైజేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇక శ్రీను వైట్ల గత సినిమాల్లో కనిపించిన కామెడీ ఎపిసోడ్స్, హీరో క్యారెక్టరైజేషన్, ఎంటర్టైనింగ్ ట్రాక్‌లకు ఈసారి సైంటిఫిక్ సెటప్‌ను జోడించడం ఆసక్తిని పెంచుతోంది. తన ఫార్ములాను పూర్తిగా మార్చకుండా.. అదే ఫార్ములాకు కొత్త ప్రపంచాన్ని సృష్టించారా అనే డిస్కషన్ కూడా మొదలైంది. శర్వానంద్ కోసం శ్రీను వైట్ల ఇలా ఒక కొత్త ఫార్ములాను సిద్ధం చేశారా అనేది సినిమా రిలీజయ్యే వరకు ఆసక్తికరంగా మారనుంది. ప్రస్తుతం ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో శర్వానంద్, భాగ్యశ్రీ బోర్సేపై కీలకమైన లవ్ సీన్స్‌ను తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు.



# బాలీవుడ్ నటుడికి అంతర్జాతీయ గుర్తింపు.. అనుపమ్ ఖేర్‌ను సత్కరించిన అమెరికా

ప్రముఖ బాలీవుడ్ నటుడు, విలక్షణ కళాకారుడు అనుపమ్ ఖేర్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో ఆయన చేసిన సేవలను, ఆయన రంగస్థల ప్రదర్శనలను గుర్తిస్తూ అమెరికాలోని ఒహాయో రాష్ట్రం ఆయనను ప్రత్యేక ప్రకటనతో సత్కరించింది. కొలంబస్‌లో ప్రదర్శించిన 'జానే పెహచానే అంజానే' అనే నాటక ప్రదర్శనను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు.
ఈ సంతోషకరమైన విషయాన్ని అనుపమ్ ఖేర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఒహాయో రాష్ట్రం నుంచి అందుకున్న గౌరవ పత్రాన్ని చేతిలో పట్టుకున్న ఫొటోను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ఈ ప్రత్యేక గౌరవాన్ని ఎంతో వినమ్రతతో, గర్వంతో స్వీకరిస్తున్నాను. నాలుగు దశాబ్దాల నా సినీ ప్రయాణాన్ని, మా 'జానే పెహచానే అంజానే' నాటకాన్ని గుర్తించినందుకు ఒహాయో గవర్నర్ మైక్




డీవైన్, లెఫ్టినెంట్ గవర్నర్ జిమ్ ట్రెస్సెల్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.ఈ గౌరవం కేవలం తనకు మాత్రమే కాదని, తనకు గుర్తింపునిచ్చిన భారత సినీ పరిశ్రమకు, తన నాటక బృందానికి కూడా చెందుతుందని అనుపమ్ ఖేర్ తెలిపారు. "స్వదేశానికి ఇంత దూరంలో ఇలాంటి గుర్తింపు లభించడం మనసును కదిలించింది. ఈ మరువలేని గౌరవానికి ఒహాయోకు ధన్యవాదాలు. జై హింద్" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.
1984లో మహేశ్ భట్ దర్శకత్వంలో వచ్చిన 'సారాంశ్' చిత్రంతో అనుపమ్ ఖేర్ తన నట ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి 'కర్మ', 'తేజాబ్', 'రామ్ లఖన్', 'దిల్', 'హమ్ ఆప్కే హై కౌన్', 'దిల్వాలే దుల్హనియా లేజాయేంగే', 'కుచ్ కుచ్ హోతా హై', 'స్పెషల్ 26', 'ఊంచాయ్' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలలో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు.
ఆయన చివరిగా 'తన్వి ది గ్రేట్' అనే చిత్రంలో కనిపించారు. ఆటిజంతో బాధపడుతున్న ఒక యువతి తన తండ్రి కలను నెరవేర్చడానికి సైన్యంలో చేరాలనుకునే స్ఫూర్తిదాయక కథతో ఈ సినిమా తెరకెక్కింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613